Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 286 పేజీలు 8 వెల : 5 శనివారం 18 ఏప్రిల్ 2026






# ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?



అలా చేస్తే మద్దతిస్తారా..?మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై కొనసాగిన సుదీర్ఘ చర్చ ముగిసింది. వీటిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా (హూఎత్ రాష్ట్రుష్ట్ర) సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు.

**అని అమిత్ షా పేర్కొన్నారు.**

మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల ఓటర్లు..

“మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే” అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు.

**ఉత్తరాది.. దక్షిణాది కాదు..**

“ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుంది” అని అమిత్ షా పేర్కొన్నారు.

> “మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరు? నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాం”



2లో..

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా

జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



2లో..

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?



## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

టెహ్రాన్: ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. హ్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది.



2లో..

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు.

2లో..

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





2లో..

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

ఉత్తరాది, దక్షిణది పేరుతో విషం చిమ్ముతున్నారు

కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో..

## శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది.



## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ఎంపిలకు ప్రధాని మోడీ పిలుపు

2లో..

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి

> మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం.

దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది.



- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ. 97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



న్యూఢిల్లీ: పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు.

నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి



న్యూఢిల్లీ:ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు.

న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా



న్యూఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.

దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు



హైదరాబాద్: సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు.

# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం



హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ÷÷–లఓల్ల÷వర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వట్టెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷మానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.


## విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷మానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో
, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.


## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

గుంటూరు: రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ. 3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?

అమరావతి: ఇతరుల గౌరవ ప్రతిష్ఠలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇన్‌చార్జ్ సజ్జల బార్గవ్ రెడ్డి , ఇతర నిందితులది ఆనాగరిక, ఆటవిక ప్రవర్తన అని ఆగ్రహించింది. ఈ క్రమంలో భార్గవ్ రెడ్డిపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనపై జారీ చేసిన ఎల్ఓసీని రద్దు చేయాలని కోరుతూ సజ్జల భార్గవ్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రుల కుటుంబ సభ్యుల ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయని హైకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తును సక్రమంగా చేసి నిందితులకు శిక్షపడేలా చేయాలని పోలీసులను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కోరినప్పుడు విచారణకు హాజరు అవుతానని అఫిడవిట్ వేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

ఉత్తేజిత దినపత్రిక

# ఆత్మకూరు పట్టణంలోని లలితా కోచింగ్ సెంటర్ లోని పేద విద్యార్థిని విద్యార్థులకు పాలీసెట్ మెటీరియల్ పంపిణీ.

**ఆత్మకూరు ఉత్తేజిత**




ఆత్మకూరు పట్టణంలోని లలితా కోచింగ్ సెంటర్ లో పాలిసెట్ ఉచిత కోచింగ్ తీసుకుంటున్న టువంటి పేద విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్. జి.సురేష్ బాబు( హెడ్ ఆఫ్ జనరల్ సెక్షన్) మరియు ఎం నవీన్ బాబు( లెక్చరర్) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నంద్యాల వారి సహకారముతో మాల మహానాడు నాయకులు మల్లె.ఎలీషా పెరుమాళ్ల. చెన్నకేశవులు మరియు ప్రాతకోట. రమేష్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పాలీసెట్ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. లలిత కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ తీసుకుంటున్న పేద విద్యార్థిని విద్యార్థులకు పాలిసెట్ మెటీరియల్ ను మాల మహానాడు నాయకులు అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రాతకోట రమేష్ మాట్లాడుతూ లలిత కోచింగ్ సెంటర్ నందు పాలీసెట్, నీట్, ఎంసెట్, ఎంట్రన్స్ పరీక్షలకు కోచింగ్ ఏర్పాటు చేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు
ఆత్మకూరు చుట్టుపక్కల ప్రాంతాలలో పేద విద్యార్థులు ఉన్నారని అటువంటి వారికి, ఉచితంగా పాలీసెట్ మరియు నీట్ ఎంసెట్ తక్కువ ఫీజు తీసుకోవడం పట్ల, వారిని అభినందించారు ఆత్మకూరు పట్టణంలో మొదటిసారి పాలిసెట్ ఎగ్జామ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
ఆత్మకూరులో పాలీసెట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నంద్యాల వారు డాక్టర్ సురేష్ బాబు( హెడ్ ఆఫ్ జనరల్ సెక్షన్ ) మరియు మన స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు. ఎంతో కృషి చేశారని అన్నారు. అదేవిధంగా ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని కూడా ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది.పంపిణీ చేసిన పాలిసెట్ మెటీరియల్ను విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి మంచిర్యాంకులతో పాస్ కావాలని మాల మహానాడు నాయకులు కోరడం జరిగింది.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్రతిభా పురస్కారాల పంపిణీ.....

**పాఠశాల విద్యార్థి బోడగల చర్వి కి ప్రతిభా పురస్కారం..**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 17:**



స్థానిక ఇందిరా నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ ప్రతిభా అన్వేషణ పరీక్షల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలో ప్రతిభా పురస్కారం అందుకున్న బోడగల.చర్వి , తన విజయానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ప్రతిభకు గుర్తింపు:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి మండల విద్యాశాఖాధికారి కె. బాలాజీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు తమలోని సృజనాత్మకతను, మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, చరవాణులు, చేతి గడియారాలు మరియు నగదు బహుమతులను అందజేశారు.నైపుణ్యాల అభివృద్ధి:పాఠశాల ప్రాంతీయ నిర్వాహకుడు సురేష్ మాట్లాడుతూ.. ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులు ఈ పరీక్షల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే గొప్ప అవకాశం పొందుతారని వివరించారు.పురస్కారం అందుకున్న సందర్భంగా బోడగల.చర్వి మాట్లాడుతూ.. తమలోని నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.పాల్గొన్నవారు:ఈ వేడుకలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, సమన్వయకర్త బాలాజీ, విభాగపు ఇన్‌ఛార్జ్‌లు లావణ్య, కాశీరావు, త్రిలోక్, లిఖిత, లీలావతి, షాలినీలతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**దేవనకొండ ఏప్రిల్ 17 ( ఉత్తేజిత )**




మండలం పరిధిలోని తెర్నేకల్ గ్రామం లో కర్నూల్ లోని సుశీల నేత్రాలయం డాక్టర్ సుధాకర్ సహాకారం తో మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ వారి ఆధ్వర్యంలో లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామం లో ఎక్కువ గా కంటికి సంబంధించిన సమస్య లతో ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి సుశీల నేత్రాలయం అధినేత డాక్టర్ పి సుధాకర్ తో చర్చించిన వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేద్దాం అని మాట ఇవ్వడం తో మాట ప్రకారం ఈరోజు తెర్నేకల్ గ్రామం లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. దాదాపు 200 మంది పేషెంట్లు చూయించుకున్నారు. అవసరం అయినా వాళ్ళుకు ఐ డ్రాప్స్ ఇచ్చారు. అవసరం అయినా వాళ్లకు దారిదాపు గా 40 మందికి ఆరోగ్య శ్రీ కింద ఆపేరేషన్ ఉచితంగా సుశీల నేత్రాలయం లో వైద్యం చేయటానికి రెఫర్ చేసారు. అదే రోజే 14 మందిని ఆపరేషన్ నిమిత్తం కర్నూల్ సుశీల నేత్రాలాయ ఆసుపత్రి కి తీసుకెళ్లారు.. ఈ కార్యక్రమం లో సుశీల నేత్రాలయం యాజమాన్యం పీఆర్వో రవి ,అప్తాలమిస్ట్ అయ్యా స్వామీ పాల్గున్నారు.మరియు గ్రామ ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# రామకార్యంలో ఒక్కటైన తారకమ్మ నగర్ ప్రజలు...

**నూతన ఆలయ కమిటీ ఏర్పాటు..**

**కోదండ రామాలయ నిర్మాణానికి ఏకగ్రీవ నిర్ణయం!"...**

**రేణిగుంట ఉత్తేజిత ఏప్రిల్ 17. తిరుపతి**



జిల్లా రేణిగుంటమండల పరిధిలోని తారకమ్మ నగర్‌లో గత కొంతకాలంగా నెలకొన్న సామాజిక వైవిధ్యం మరియు వర్గ విభేదాలు తొలగిపోయి, ఆధ్యాత్మికతతో గ్రామం కొత్త రూపు సంతరించుకుంది. గ్రామస్థులందరూ తమ పాత విభేదాలను పక్కన పెట్టి, గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు స్థానికంగా పెద్ద చర్చనీయాంశమైంది.
?ఏకాభిప్రాయంతో ఆలయ నిర్మాణ తీర్మానం
?గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో భక్తులందరూ ఒకే తాటిపైకి వచ్చారు. దైవ కార్యంలో అందరూ భాగస్వాములు కావాలని, సకాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని గట్టిగా తీర్మానం చేసుకున్నారు. పరస్పర సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని, ఇది గ్రామ ఐక్యతకు నిదర్శనమని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.
?పారదర్శకత కోసం నూతన కమిటీ ఏర్పాటు
?ఆలయ నిర్మాణ పనులను, నిధుల సేకరణను అత్యంత పారదర్శకతతో నిర్వహించేందుకు ఒక లి'ఆలయ నిర్మాణ కమిటీ'లిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ఎంపిక జరిగింది. ఈ కమిటీ భక్తులందరినీ సమన్వయం చేస్తూ పనులను వేగవంతం చేసే బాధ్యతను భుజాన వేసుకుంది.
?దేవదాయ శాఖ పరిధిలోకి ఆలయ నిర్వహణ
?ఆలయ భవిష్యత్తును మరియు శాశ్వత నిర్వహణను దృష్టిలో ఉంచుకుని, ఈ కోదండ రామాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ శాఖ (జుఅనశీషఎవత్ం ఐవజుఖతీఎవత్) పరిధిలోకి తీసుకురావాలని భక్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధూప దీప నైవేద్యాలు నిరంతరాయంగా సాగాలని వారు ఆకాంక్షిస్తున్నారు.
?ఐక్యతకు పిలుపు
?కులం, మతం, వర్గం అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ స్వామివారి సేవలో భాగస్వాములు కావాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మోహన్, కోటి, బాలాజీ, మణి, రాజేష్, హరి తదితరులు పాల్గొని, ఆలయ నిర్మాణానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని భక్తులు ధీమా వ్యక్తం చేశారు.

# సమానత్వ భారత నిర్మాణానికి మరో బలమైన అడుగు

**--- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ**

**దేవనకొండ ఏప్రిల్ 17 (ఉత్తేజిత)**



మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ రాజకీయ వ్యవస్థలో కొత్త దిశను ప్రారంభించింది. ఇది కేవలం మహిళలకే కాకుండా మొత్తం సమాజానికి న్యాయం చేసే నిర్ణయం.
ఎన్నో సంవత్సరాలుగా అవకాశాల కోసం ఎదురు చూసిన మహిళలకు ఇప్పుడు తమ ప్రతిభను నిరూపించుకునే వేదిక లభించింది. మహిళలు ముందుకు వస్తే కుటుంబం, సమాజం, దేశం అన్నీ సమతుల్యంగా అభివృద్ధి చెందుతాయి అనే నమ్మకం మరింత బలపడింది.
ఈ నిర్ణయం ద్వారా రాబోయే రోజుల్లో మహిళలు నాయకత్వంలో ముందంజలో నిలిచి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా మారతారు. ఇది నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక.
ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను
ఈ గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న భారత ప్రభుత్వానికి, అలాగే దీనికి మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# మహిళా బిల్లులో బీసీలకు ప్రత్యేక కోటా అంశం పొందుపరచాలి....

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్...**

**రేణిగుంట ఉత్తేజిత , ఫిబ్రవరి 17.**



మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇచ్చే అంశాన్ని ఖచ్చితంగా పొందుపరచాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే మహిళా బిల్లు గత 21 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను ఆయన ప్రస్తావించారు.మహిళా పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్ కోసం దేశ విదేశాల మహిళా ప్రతినిధులు డిమాండ్ చేసిన సంగతి విదితమే. అయితే దేశ వ్యాప్తంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలు 56 శాతం మంది ఉన్నారని, 33 శాతం మహిళా బిల్లు పార్లమెంటులో ఆమోదించితే, ఉన్నత వర్గం మహిళ మీద ఒక బలహీన వర్గ మహిళ పోటీకి నిలబడి గెలవగలదా అని పూల వెంకటాద్రి యాదవ్ ప్రశ్నించారు.కావున ఆ బిల్లులో అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించి బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, ఎంజి. రాజేష్, శ్రీకాంత్, వరలక్ష్మి, వెంకటేష్, తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.




# గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చట్ట రీత్యా నేరం

తిరుపతిస్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 17: జిల్లాలో పట్టుబడిన సుమారు 4,100 కేజీల గంజాయిని కోర్టు అనుమతి తో డిస్ పోజ్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రేణిగుంట మండలం తుక్కివాకం వద్ద ఉన్న సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ల సమక్షంలో చట్టపరమైన విధానాల ద్వారా డిస్ పోజ్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంజాయి పండించడం, రవాణా, వినియోగం పై చాలా కఠినంగా వ్యవహరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈగల్ సంస్థను ఏర్పాటు చేసి ఐజీ ర్యాంక్ అధికారిని నియమించి ప్రతి జిల్లాలో అనుబంధంగా అధికారులను ఏర్పాటు చేసి గంజాయి మరియు ఇతర డ్రగ్స్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతున్నదన్నారు. తిరుపతి జిల్లాలో గడిచిన రెండు నుంచి మూడు సంవత్సరాల్లో సీజ్ అయినటువంటి గంజాయిని తూకివాకంలో ఇన్సినరేషన్ పద్ధతి ద్వారా డిస్పోజ్ చేస్తున్నామని, సుమారు 208 కేసుల్లో పట్టుబడిన సుమారు రూ.20 కోట్ల విలువ గల 4,100 కేజీల గంజాయిని కోర్టు నుంచి అనుమతి తీసుకుని డిస్పోజ్ చేస్తున్నామన్నారు. దీని ద్వారా గంజాయి రవాణా, వినియోగించే వారికి గట్టి హెచ్చరిక పంపినట్లవుతుందన్నారు. తిరుపతి పట్టణం బెంగళూరు, చెన్నైకి ఒక ట్రాన్సిట్ పాయింట్‌గా గంజాయి రవాణాలో గుర్తించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాకు ఎక్కువగా ఏఎస్ఆర్ జిల్లా నుంచి వైజాగ్, కాకినాడ మీదుగా బస్సుల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో తిరుపతికి వచ్చి, ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు మరియు కేరళకు వెళ్లడం గమనించామన్నారు. వాటిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సెర్చ్ పార్టీలను పెట్టి ట్రైన్స్, బస్సులు, లగేజీలను పరిశీలించి చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయిని సీజ్ చేయడంతో పాటు లక్ష మంది స్కూల్ మరియు కాలేజ్ 8, 9, 10 మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులను ఒకే వేదికపైకి తెచ్చి, ఆన్లైన్ ద్వారా గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాల మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు.
ఒక వైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో వైపు పిడి యాక్ట్ కింద కేసులు పెడుతూ గంజాయి వాడకాన్ని నియంత్రిస్తున్నామన్నారు.

# కామ్రేడ్ నాగేష్ మృతి తీరనిలోటు: సిపిఎం

**ఆత్మకూరు ఉత్తేజిత**



కొత్తపల్లి: కామ్రేడ్ నాగేష్ శివపురం గ్రామం సిపిఎం పార్టీలో గత 36 సంవత్సరాలుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిఎస్ బాలయ్య జి దాసు అన్నారు శుక్రవారం నాడు నాగేష్ మృతదేహంపై సిపిఎం పార్టీఎర్రజెండా కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ నాగేష్ 1990 నుంచి శివపురం గ్రామంలో సిపిఎం పార్టీ, మరియు వ్యవసాయ కార్మిక సంఘం సభ్యుడిగా కొనసాగుతున్నాడు గ్రామంలో జరిగిన అనేక భూ పోరాటాల్లో పాల్గొని పోలీసు కేసులను సైతం ఎదుర్కొన్నాడు అన్నారుఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సిపిఎం పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో నేటి వరకు పార్టీ సభ్యుడిగా కొనసాగుతున్నారని ఇటువంటి పార్టీ సభ్యుని కోల్పోవడం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు నాగేష్ కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మరియు ఆయన మృతికి సంతాపాన్ని తెలియజేశారు సిపిఎం నాయకులు పి. చిన్న చిన్నయ వడ్డెమాను చిన్నయ్య సింగరాజుపల్లి సిపిఎం పార్టీ నాయకులు ఎన్ దాసు పి ఏసన్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు పవన్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనాలను అందించాలి!ఏఓ మల్లేష్ కుమార్

**ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 17 సి.బెళగల్**



మండలంలోని మండల వ్యవసాయ అధికారి, జి.మల్లేష్ కుమార్ ఆకస్మికంగా మండలం పరిధిలోని విత్తనం మరియు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు.సి.బెళగల్ గ్రామంలోని, ఓం శ్రీ నాగసాయి ఏజెన్సీస్ మరియు విశ్వజిత్ ట్రేడర్స్ నందు తనిఖీలో భాగంగా వ్యవసాయ అధికారి డీలర్లతో మాట్లాడుతూ ఈ సంవత్సరం రాబోయే ఖరీఫ్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను,ఎరువు పురుగుమందులను రైతులకు అందించాలని తెలియజేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో అధిక మొత్తంలో పత్తి పంట సాగు చేయడం జరుగుతుంది కావున రైతులు మరియు డీలర్లు నాణ్యమైన పత్తి విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. ఒక పత్తి ప్యాకెట్ ధర 901/- రూపాయలు,475 గ్రాములు ఉంటుందని తెలియజేశారు.డీలర్లు ఈ ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కడైనా అధిక ధరలకు అమ్మినట్లయితే వారి పైన చర్యలు తీసుకోబడనని వ్యవసాయ అధికారి తెలియజేశారు.రైతులు విత్తనములు తీసుకునేటప్పుడు ఖచ్చితంగా రసీదు పొందవలెను. అదేవిధంగా రైతులు ఏ రకం పత్తి విత్తనాలు తీసుకున్నారో ఆ ప్యాకెట్స్ ను పంట కాలం పూర్తి అయ్యేంతవరకు తీసి పెట్టుకోవాల్సిందిగా తెలియజేశారు.డీలర్లకు కూడా వ్యవసాయ అధికారి సలహా సూచనలు చేశారు.ప్రతిరోజు స్టాక్ నిలువ తెలియజేయాలన్నారు. రైతులు తీసుకున్నటువంటి విత్తనాలకు కచ్చితంగా బిల్లు లేదా రసీదు ఇచ్చి వారితో సంతకం చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు.అదేవిధంగా రైతులకు మరియు డీలర్లకు వ్యవసాయ అధికారి తెలియజేయడమేమనగా ఎక్కడైనా లూజు పత్తి విత్తనాలుగాని లూజ్ విత్తనాలు గాని అమ్మినట్లయితే సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు,డీలర్స్ సోదరులు పాల్గొన్నారు.

# చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్ధతి



పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీ లిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్దంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

# దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

## మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్



అమరావతి: భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదంగా మిగిలిపోదని.. అది మన నాగరికతకు బలమైన శక్తిగా నిలుస్తుందన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

**రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత**

**భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ**




హైదరాబాద్: ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతా యని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ

రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40-45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో

తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి.

విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45-47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

# తెలంగాణలో తప్పులతడకగా బిసి గణన

**మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపణ**

హైదరాబాద్: తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటివరకు అమలు చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం పదవులు ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ కుటుంబాల వివరాలు సరిగ్గా సేకరించలేదనే కారణంతోనే తెలంగాణలో కుల గణన వివరాలు బయటపెట్టారని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ గణాంకాలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని స్పష్టం చేశారు. బీసీలకు న్యాయం జరగాలంటే ముందుగా కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేయాల్సిందేనని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. చట్టసభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని, బీసీలు చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో 56 శాతం పైగా ఉన్న బీసీ జనాభాకు తగిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.





# మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు..



ఈ సంవత్సరం డిసెంబర్ 8న కేరళలో కొత్త కరోనా వేరియెంట్ 1 ని కనుగొన్నారు. కేరళలో ఇప్పటికే ఒకరు ప్రాణాలు విడిచారు. ఈ వేరియెంట్ త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఇంతకు ముందు ఈ వ్యాధి అమెరికా, చైనాలో కనుక్కున్నారు. మూడో కేసు ఇండియాలో వచ్చింది. ముందు వచ్చిన ఒమిక్రాన్ స్ట్రెయిన్ కంటే కొత్త స్ట్రెయిన్ చాలా భిన్నంగా లేదని ఆరోగ్య శాఖ చెబుతోంది. అయితే, వీటి నివారణకు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి ఉంటే వెంటనే డాక్టర్స్‌ని సంప్రదించాలి.

ప్రస్తుతం కేరళ నుండి వచ్చిన కోవిడ్ %జీచీ%.1 సెప్టెంబర్‌లో అమెరికాలో మొదటిసారి కనుగొనబడింది. డిసెంబర్ 15 వరకూ చైనాలో ఏడు కేసులు నమోదయ్యాయి. యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియాలో.. కేరళలో కనుక్కున్న కొత్త వేరియెంట్ 79 ఏళ్ళ మహిళని బలి తీసుకుంది. గురుగ్రామ్‌లోని బిర్లా హాస్పిటల్ డాక్టర్ గతంలో వ్యాక్సిన్స్ ఈ సమస్య నుంచి కాస్తా ఉపశమనాన్ని ఇస్తాయని చెబుతున్నారు.

లక్షణాలు.. అమెరికాలో కనుక్కున్న ఈ వ్యాధి 15 నుండి 29 శాతం కేసులకి కారణమైంది ఇది వేగంగా వ్యాపిస్తోంది. ప్రస్తుతం అక్కడ ఆస్పత్రుల్లో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉంది. అయితే, నమోదైన కేసుల్లో చాలా మందికి జ్వరం, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పి, జీర్ణ సమస్యలు ఉన్నాయి.

వ్యాధి లక్షణాలు.. ఇప్పుడు ఇది మన ఇండియాలోని కేరళలోనూ పాకింది. కొంతమంది ప్రజలకి చాలా లక్షణాలు ఉంటున్నాయి. సాధారణంగా నాలుగైదు రోజుల్లో లక్షణాలు తగ్గుతాయి.

ఇతర జాతులతో పోలిస్తే ఇది అంత తీవ్రమైంది కాదు.. మనం ముందు నుంచే సబ్బులతో చేతులు కడగడం, మాస్కులు వాడడం, సామాజిక దూరం పాటించడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. కొంతమంది ఆరోగ్య నిపుణులు చెప్పినట్లుగా కోవిడ్ వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ కూడా తీసుకోవాలి.

ముందు జాగ్రత్తలు.. చేతులతో కళ్ళు, ముక్కు, నోటిని ఎప్పుడు తాకడం మానండి. బయటికి వెళ్ళినప్పుడు వచ్చినప్పుడు మాస్క్ వాడండి. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మాస్క్ వాడాలి. కరోనా ప్రధాన వ్యాధి లక్షణం జ్వరం, దగ్గు. కాబట్టి, మీ చుట్టుపక్కల ఎవరైనా దగ్గడం, తుమ్ముతుంటే వారికి వీలైనంత వరకూ దూరంగా ఉండాలి. జలుబు, దగ్గుతో బాధపడే వారిని కలిసినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం.


# క్యాన్సర్ రాకుండా చేసే ఆహారాలు











క్యాన్సర్.. ఈ పేరు వింటేనే గుండెల్లో ఏదో తెలియని భయంగా ఉంటుంది. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధో అందరికీ తెలిసిందే. క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా మిలియన్ల మంది మరణిస్తున్నారు. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మరణాల్లో క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ రోజుల్లో ఎవరకైనా, ఏ వయసు వారికైనా క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లను మనం నిరోధించలేం. అయితే, జీవనశైలి కారణంగా వచ్చే క్యాన్సర్ల ముప్పును కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. మన డైట్‌లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం మన ఆరోగ్యాన్ని రక్షంచడంతో పాటు.. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి.. మన డైట్‌లో ఎలాంటి ఆహారం చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆకుకూరలు.. పాలకూర, కాలే, స్విస్ చార్డ్ వంటి ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు.. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. వాటి పోషకాలను నిలుపుకోవడానికి వాటిని పచ్చిగా సలాడ్‌ల రూపంలో, ఉడికించి తీసుకోండి. (%అఝుస్త్రవ ంశీబతీఛవ – జూఅఇఝుఝుఎ)

బెర్రీస్.. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. బెర్రీస్ సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. రోజూ మీ ఆహారంలో బెర్రీస్ కచ్చితంగా తీసుకోవడానికి ట్రై చేయండి.

టొమాటో.. టొమాటోలు లైకోపీన్‌తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడుతుంది, ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. ఇవి ప్రోస్టేట్, , ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తాయి. టొమాటోలను వండడం, ప్రాసెస్ చేయడం వల్ల లైకోపీన్ యొక్క జీవ లభ్యత పెరుగుతుంది, కాబట్టి టొమాటో సాస్, గ్రేవీ రూపంలో తీసుకోండి.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కూరగాయలలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్, క్యాబేజీ మీ డైట్‌లో చేర్చుకోండి. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడతాయి. క్యాన్సర్ కణాలతో పోరాడటానికి, వాపును తగ్గించడానికి తోడ్పడతాయి. క్రూసిఫరస్ కూరగాయలలో పోషకాలను కాపాడుకోవడానికి.. వాటిని పచ్చిగా, ఉడికించి తీసుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవడానికి గ్రీన్ టీ రోజూ తీసుకోండి.

తృణధాన్యాలు.. బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, హెూల్ వీట్ వంటి తృణధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. మీ డైట్‌లో శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా తృణధాన్యాలను ఎంచుకోవడం మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి కడుపు, కొలొరెక్టల్ ప్రోస్టేట్ క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఈ సమ్మేళనాలకు క్యాన్సర్ కణాలను మందగించే, నాశనం చేసే సామర్థ్యం ఉంది.

పసుపు.. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి.ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి, రొమ్ము, పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. పసుపును కూరలు, స్మూతీస్, మసాలాగా ఉపయోగించండి.

సిట్రస్ పండ్లు.. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బత్తాయి, కమల వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సిట్రస్ పండ్లను మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు.

# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!









ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటవ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..




షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..




చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిందంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.

కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.

పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.



నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.



వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్మును దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.



మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.

# ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..




మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? అయితే, మీకో గుడ్‌న్యూస్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. మ్యూచువల్ ఫండ్స్ రికరింగ్ పేమెంట్స్ కోసం ఆటో డెబిట్ లిమిట్‌ను రూ.1 లక్షకు పెంచింది. దీంతో ఎలాంటి ఓటీపీ అథెంటికేషన్ లేకుండానే బ్యాంక్ అకౌంట్ నుంచి పేమెంట్స్ చేయొచ్చు. ఆ వివరాలు తెలుసుకుందాం.

మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లు ఇకపై ఇ-మ్యాండెట్స్ ద్వారా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేకుండానే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ మొత్తం ఇన్వెస్ట్ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. ఇది ఫండ్స్ ఇన్వెస్టర్లకు మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న వివిధ నిర్ణయాలను గత శుక్రవారం ప్రకటించారు గవర్నర్ శక్తికాంత దాస్. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్, క్రెడిట్ కార్డు బిల్స్ పేమెంట్స్ వంటి కేటగిరీలకు చేసే ఆటో డెబిట్ రికరింగ్ పేమెంట్లలో ఏఎఫ్ఏ అవసరం లేకుండానే చేసే పేమెంట్ల పరిమితిని రూ.1 లక్షకు పెంచుతున్నట్లు తెలిపారు.

గత శుక్రవారం మానిటరీ పాలసీ కమిటీలోని నిర్ణయాలను వెల్లడించారు గవర్నర్ శక్తికాంత దాస్. కీలక పాలసీ రేటు రెపో రేటును యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది వరుసగా ఐదోసారి వడ్డీ రేట్లను మార్చకుండా కొనసాగించడం. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పెంచలేదు. ఈ సందర్భంగానే రికరింగ్ ట్రాన్సాక్షన్ల ఇ-మ్యాండెట్ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కస్టమర్ల సౌలభ్యం కోసం డిజిటల్ ట్రాన్సాక్షన్ల సెక్యూరిటీ, భద్రతను ఆలోచించి రికరింగ్ ట్రాన్సాక్షన్లకు ఇ-మ్యాండెట్ ప్రాసెస్‌ను ఆగస్టు 2019లో తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ప్రస్తుతం అడిషనల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏఎఫ్ఏ లేకుండా రూ.15 వేల వరకు చేయొచ్చు. దానిని దాటితే ఓటీపీ అథెంటికేషన్ అవసరమయ్యేది. అందుకు ముందు జూన్ 2022లో దీనిని అప్డేట్ చేసింది ఆర్‌బీఐ. ప్రస్తుతం నెలకు ఇ-మ్యాండేట్స్ అనేవి 8.5 కోట్లుగా నమోదవుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. వాటి విలువ సుమారు రూ.2,800 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వ్యవస్థ అనేది స్థిరంగా ఉందని, మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం, క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్స్ లకు సంబంధించిన ట్రాన్సాక్షన్ల సైతం అనేది రూ. 15 వేలకుపైగా జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో ఈ లిమిట్‌ను పెంచాల్సిన అవసరం ఉందని గుర్తించి రూ.1 లక్షకు పెంచినట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

# టాటా కంపెనీ మరో ఝలక్..




టాటా మోటార్స్ మరో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే కార్ల ధరలు పెంచుతున్నామని ప్రకటించిన టాటా కంపెనీ లారీలు, ట్రక్కుల వంటి కమర్షియల్ వాహనాల ధరలనూ పెంచనున్నట్లు తెలిపింది. వాణిజ్య వాహనాల ధరలు భారీగా పెరగనున్నాయి. జనవరి నుంచే కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి తమ కార్ల ధరలు పెంచుతున్నట్లు దాదాపు అన్ని కంపెనీలు ప్రకటించాయి. అందులో టాటా గ్రూప్ సంస్థ టాటా మోటార్స్ సైతం ఉంది. జనవరి నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించింది. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. కార్ల ధరల పెంపుతో పాటు తమ సంస్థ నుంచి వస్తోన్న కమర్షియల్ వాహనాల ధరలను సైతం పెంచుతామని వెల్లడించింది. అంటే లారీలు, ట్రక్కుల వంటి వాణిజ్య వాహనాలూ మరింత ప్రియం కానున్నాయి. కార్లతో పాటే వాణిజ్య వాహనాల ధరల పెంపు సైతం వచ్చే ఏడాది జనవరి 1, 2024 నుంచి అమలులోకి వస్తాయని టాటా మోటార్స్ పేర్కొంది. మోడల్‌ను బట్టి పెంపు 3 శాతం వరకు ఉంటుందని తెలిపింది. అంటే ఒక్కసారిగా భారీగా ధరలు పెరగనున్నాయని చెప్పుకోవచ్చు. ఈ మేరకు డిసెంబర్ 10, 2023 రోజున వెల్లడించింది టాటా మోటార్స్. అలాగే ధరల పెరుగుదల గత తయారీ ఖర్చుల పెరుగుదలతో ఏర్పడిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది కంపెనీ. ఈ ధరల పెంపు అనేది వాణిజ్య వాహనాల్లోని అన్ని మోడళ్లకు వర్తిస్తుందని వెల్లడించింది.

టాటా మోటార్స్ వివిధ మోడళ్ల ప్రయాణికుల వాహనాలను విక్రయిస్తోంది. అందులో హ్యాచ్‌బ్యాక్ టియాగో నుంచి ప్రీమియం ఎస్‌యూవీల వరకు ఉన్నాయి. వాటి ధర రూ. 5. 6 లక్షల నుంచి రూ. 25. 94 లక్షల వరకు ఉంది. అయితే, వచ్చే జనవరి నుంచి ఈ ధరలు మరింత పెరగనున్నాయి. ఇప్పటికే మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హోండా, ఆడీ, హ్యూందాయ్ ఇండియా కంపెనీలు కార్ల ధరల పెంపు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టాటా మోటార్స్ షేర్లు బీఎస్ఈలో డిసెంబర్ 8వ తేదీన 1 శాతం మేర పడిపోయి రూ.714. 65 వద్ద స్థిరపడ్డాయి.

# 20 రూపాయలతో రూ.2 లక్షల ప్రమాద బీమా..

మీ బ్యాంక్ ఖాతాలో ఒక 20 రూపాయలు ఉంటే చాలు రూ. 2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చు. ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవించి మరణించినా లేదా వైకల్యం సంభవించినా ఆపద వేళల అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం తీసుకొచ్చింది. ఈ పథకంలో చేరడం ఎలా? బీమా ఎలా పొందాలి అనేది తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా సామాన్యులకు ప్రమాద బీమా సౌకర్యం అందుతోంది. పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేకా వైకల్యం పొందినా ఈ స్కీమ్ అండగా ఉంటుంది. దీని కాలపరిమితి ఒక ఏడాది ఉంటుంది. ప్రతి ఏటా పొడిగించుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి ఈ స్కీమ్‌లో చేరొచ్చు. ఇందుకోసం ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. ఉమ్మడి ఖాతా విషయంలో పేర్లు ఉన్నవారందరూ ఈ పథకంలో చేరవచ్చు. ఎన్నారైలు కూడా ఈ పథకంలో చేరడానికి అర్హులు. కానీ క్లెయిమ్ చేయాల్సి వచ్చిన సమయంలో లబ్ధిదారుడికి/నామినీకి భారత కరెన్సీలో చెల్లింపు చేస్తారు.

ప్రీమియం ఎంత, ఎలా చెల్లించాలి?

ఈ పథకం ప్రీమియంను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఏడాదికి రూ. 12 నుంచి రూ.20కి పెంచింది. ఈ పేమెంట్లకు ఆటో డెబిట్ ఆప్షన్ అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి బీమా పథకం అమలు అవుతుంది. ప్రతి ఏడాది జూన్ 1లోగా పాలసీని పునరుద్ధరించుకోవలసి ఉంటుంది. ఎవరైనా చందాదారుడు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకంలో చేరినట్లైతే, క్లెయిమ్ సమయంలో కేవలం ఒక బ్యాంకు ఖాతాకు మాత్రమే చెల్లిస్తారు.

ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద చందాదారుడు ప్రమాదానికి గురై మరణించినా లేదా శాశ్వతంగా వైకల్యానికి గురైనా రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి గురైతే రూ.1 లక్ష పరిహారం చెల్లిస్తారు. ప్రమాదంలో రెండు కళ్లు పూర్తిగా కోల్పోయినా, రెండు చేతులు/కాళ్ళు కోల్పోయినా దానిని శాశ్వత వైకల్యంగా గుర్తిస్తారు. అదే ఒక కాలు లేదా ఒక చెయ్యి కోల్పోయి, కంటి చూపు కోల్పోయినా దానిని పాక్షిక వైకల్యంగా గుర్తిస్తారు.సహజ విపత్తుల కారణంగా జరిగిన ప్రమాదాలు, మరణం లేదా వైకల్యం మాత్రమే ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద కవర్ అవుతుంది. ఆత్మహత్య చేసుకున్న సందర్భాల్లో ఈ పథకం వర్తించదు.

# రిటైర్మెంట్ తర్వాత నెల నెలా ఆదాయం కావాలా?

సంపాదించే వయసులోనే పదవీ విరమణ గురించి ఆలోచించాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఇప్పటి నుంచి మంచి ప్రణాళికతో పెట్టుబడి పెడితే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా గ్యారెంటీ రిటర్న్ పొందవచ్చు. అందుకు ఏం చేయాలి? ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన దేశ జనాభాలో ఎక్కువ శాతం యువత ఉన్నారు. కానీ ఒక ఇరవై, ముప్పై ఏళ్ల తర్వాత ఇప్పుడు యువతరంలో ఉన్న వారంతా రిటైర్‌మెంట్ వయసుకు చేరుకుంటారు. అప్పటి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వారంతా ఒక బలమైన రిటైర్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవడం చాలా అవసరం. నెల నెలా గ్యారెంటీ రిటర్న్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే ఆర్థిక భద్రతా ఉంటుంది. అయితే.. ఇప్పటి నుంచే పదవీ విరమణ గురించి ఆలోచించడం ఎందుకు అనే భావనలో చాలా మంది ఉంటారు. ఈ అవగాహన లేమి వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మన ముందు తరం వాళ్లు చాలా మంది పెన్షన్ వచ్చే ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ కావడం, అలాగే ప్రస్తుతం మన జనాభాలో ఎక్కువమంది యువత ఉండటంగా చెప్పుకోవచ్చు. ప్రధానంగా రిటైర్‌మెంట్ ప్లాన్ విషయంలో రెండు అంశాలు బేరీజు వేసుకోవాలి. మనకు అవసరమైన రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి? ఆ మొత్తం సమకూరడానికి ఎలాంటి మదుపు చేయాలి? అనేది చాలా ముఖ్యం. రిటైర్‌మెంట్ ఫండ్ అనే విషయంలో 4 శాతం మాత్రమే ఖర్చులకు



తీసుకోవడం అనే సూత్రం చాలా ప్రాచుర్యం పొందింది. చాలా సరళమైన ఈ విధానం 90లలో విలియం బెంజెన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ ప్రతిపాదించారు. ఈ సూత్రం ప్రకారం రిటైర్‌మెంట్ తర్వాత ప్రతీ ఏడాది పోగు చేసుకున్న ఫండ్ నుంచీ 4 శాతం తమ ఖర్చులకు తీసుకోవాలి. బెంజెన్ ప్రకారం ఇలా చేయడం వల్ల రిటర్మెంట్ తర్వాత కనీసం 33 సంవత్సరాల పాటూ ఉండే అవసరాలకు మనం పోగు చేసుకున్న ఫండ్ సరిపోతుంది. ఈ సూత్రం ప్రకారం ప్రస్తుతం నెల అవసరాలకు రూ.25 వేలు ఖర్చు పెట్టుకుంటున్న కుటుంబం ఇరవై ఏళ్ల తర్వాత ఇదే రకమైన జీవన శైలిని కొనసాగించాలంటే రూ.2.40 కోట్లు కావాల్సి వస్తుంది. రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి అనే విషయం మీద స్పష్టత వచ్చాక, ఆ మొత్తం సమకూర్చుకోవడానికి ఎలాంటి మార్గాల్లో ఎంత మదుపు చేయాలో అర్థం చేసుకోవాలి. నెల జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీం, మ్యూచువల్ ఫండ్స్ వంటివి పరిశీలించవచ్చు. రిటైర్మెంట్ ఫండ్ ఏర్పరచుకోవడానికి కాస్త రిస్క్ తీసుకునే ఉద్యోగులకు మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా చెప్పుకోవచ్చు. ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ లాంటి స్కీములతో పోలిస్తే కొంతం రిస్క్ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం పాటు మదుపు చేస్తారు కాబట్టి రిస్క్ అంతగా ఏర్పడదు. 15 ఏళ్లు ఆ పైన మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేస్తే ఎలాంటి రిస్క్ ఇబ్బంది పెట్టదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. నెలకు రూ.20 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తున్నారు అనుకుందా వారు 20 ఏళ్ల పాటు మదుపు చేస్తే సగటున 18 శాతం రాబడి వస్తుందని అనుకుంటే వారి కార్పస్ రూ.2 కోట్ల 30 లక్షల పైన అవుతుంది. అయితే, ఈ స్థాయిలో రాబడి కష్టమే. కానీ, 12 నుంచి 15 శాతం ఇస్తున్న ఫండ్స్ చాలా ఉన్నాయి. వాటిల్లో ఇన్వెస్ట్ చేయడం మంచిది.

# 2019లో టికెట్టే ఇవ్వలేదు.. ఈసారి ఏకంగా సీఎం పోస్ట్..

ఛత్తీస్‌గఢ్ కొత్త సీఎం ప్రస్థానం

ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా గిరిజన నాయకుడు విష్ణుదేవ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ శాసనసభా పక్షనేతగా విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ అధిష్టానం ఎంపికచేసింది. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన విష్ణుదేవ్.. కేంద్రమంత్రిగానూ వ్యవహరించారు. 2023 ఎన్నికల్లో గిరిజనుల ఓట్లను ఆకర్షించడంలో విష్ణుదేవ్ సాయ్ కీలకంగా వ్యవహరించారు.



ఛత్తీస్‌గఢ్ కొత్త సీఎంగా విష్ణుదేవ్ సాయ్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన విష్ణుదేవ్ వారం రోజుల సస్పెన్స్‌కు బీజేపీ అధిష్టానం తెరదించింది. ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ సాయ్‌ను బీజేపీ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీఎం ఏంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ.. ఎమ్మెల్యేలతో భేటీ తర్వాత నిర్ణయం తీసుకుంది. మొత్తం 54 మంది ఎమ్మెల్యేలు బీజేపే శాసనసభాపక్షనేతగా విష్ణుదేవ్ సాయ్‌ను ఎన్నుకున్నారు. విష్ణుదేవ్ సాయ్ గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. ప్రధాని మోదీ తొలి కేబినెట్‌లో కేంద్ర మంత్రిగానూ వ్యవహరించారు. మరోవైపు ఛత్తీస్‌గడ్ మాజీ సీఎం రమణ్‌సింగ్‌ను పక్కన బెడుతూ.. కొత్త వ్యక్తి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపింది. అంతకుముందు బీజేపీ శాసనసభా పక్ష నేతను ఎన్నుకునేందుకు బీజేపీకి చెందిన 54 మంది ఎమ్మెల్యేలు రాయ్?పూర్‌లో సమావేశమయ్యారు. వీరితో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, పార్టీ జనరల్ సెక్రటరీ దుష్యంత్ కుమార్ గౌతమ్, ఛత్తీస్‌గడ్ బీజేపీ ఇంఛార్జ్ ఓమ్ మాథూర్, మరో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ భేటీ అయ్యారు. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ శాసనసభాపక్ష నేతగా విష్ణుదేవ్ సాయ్‌ను ఎన్నుకున్నారు. 59 ఏళ్ల విష్ణుదేవ్ సాయ్ ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లోని కున్‌కురీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. శాసనసభ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ దాదాపు క్లీన్ స్వీప్ చేయగా.. ఇందులో విష్ణుదేవ్ సాయ్ కీలకపాత్ర పోషించారు. విష్ణుదేవ్ సాయ్.. సాహు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. దుర్గ్, రాయ్‌పూర్, బిలాస్ పూర్ డివిజన్లలో ఈవర్గం జనాభా అధికంగా ఉంది. మరోవైపు విష్ణుదేవ్ సాయ్ గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు ఎంపీగా గెలిచారు.రాయ్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి 1999 నుంచి 2014 వరకూ నాలుగుసార్లు ఎంపీగా గెలుపొందారు. అయితే 2019 ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అధిష్టానం టికెట్ ఇవ్వలేదు మూడుసార్లు ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షునిగా ఉన్నారు. ఐదురాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఛత్తీస్‌గఢ్ శాసనసభకు ఎన్నికలు జరిగాయి. 90 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 54 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. 2018లో 68 సీట్లు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఈసారి 35 సీట్లకు పరిమితమైంది. గోండ్వానా గణతంత్ర పార్టీకి ఒక సీటు వచ్చింది. అయితే శాసనసభ ఫలితాలు వెల్లడి అయ్యి వారం రోజులు కావస్తున్నా.. సీఎంను ఎంపికచేయలేకపోతున్నారటూ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే విష్ణుదేవ్ సాయ్‌ను ముఖ్యమంత్రిగా నియమించింది బీజేపీ అధిష్టానం.

2018 ఎన్నికల్లో గిరిజనులు అధికంగా ఉన్న సర్‌గుజా డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం ప్రదర్శించింది. ఈ డివిజన్‌లో ఉన్న 14 స్థానాలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అయితే 2023 ఎన్నికల్లో విష్ణుదేవ్ సాయ్ ప్రభావంతో ఈసారి హస్తం పార్టీకి చుక్కెదురైంది. ఈ డివిజన్‌లో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ జనాభాలో ఎస్టీల వాటా 32 శాతం కాగా.. బీజేపీ 29 సీట్లు కేటాయించింది. వాటిలో 17చోట్ల గెలుపొందింది.

# వేలిముద్రలు లేకున్నా ఆధార్ పొందొచ్చు..




ఆధార్. ఇది ఇప్పుడు మన దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు. అయితే ఆధార్ కార్డు తప్పనిసరి కాదు అని ప్రభుత్వం ఎన్నిసార్లు చెప్పినా.. దాని అవసరం మాత్రం నిత్యం ఏదో ఒక రకంగా ఉంటూనే ఉంది. కానీ కొందరి వేలి ముద్రలు పడకపోవడంతో ఆధార్ కార్డు పొందడం కష్టంగా మారింది. అయితే అలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఒక గుడ్ న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డు పొందడానికి వేలిముద్రలు తప్పనిసరిగా కావాలి. అయితే వేళ్లు లేని వారు.. వేలి ముద్రలు సరిగా పడని వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఐరిస్ ద్వారా ఆధార్ పొందవచ్చని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వేళ్లు లేవని, వేలి ముద్రలు సరిగా పడటం లేదన్న పేరుతో ఆధార్‌ను తిరస్కరించలేరని స్పష్టం చేశారు. తనకు చేతి వేళ్లు లేని కారణంగా ఆధార్‌లో పేరు నమోదు చేయించుకోలేక పోతున్నానంటూ కేరళకు చెందిన జోసిమల్ పీ జోస్ చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్ స్పందించారు. కేరళలోని కొట్టాయం జిల్లా కుమరకోం పట్టణంలో వేళ్లు లేని జోసిమోల్ పి.జోస్ అనే మహిళ ఇంటికెళ్లి సిబ్బంది ఆధార్ నమోదు చేసిన విషయాన్ని శనివారం కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఆమె విషయంలో మంత్రి జోక్యం చేసుకుని ఆధార్ ఇప్పించారు. వేలి ముద్రలు ఇవ్వలేని వాళ్లు ఐరిస్ స్కాన్ ద్వారా ఐరిస్ సరిగా రానివాళ్లు వేలిముద్రల ద్వారా ఆధార్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఎవరికైనా వేలి ముద్రలు, ఐరిస్ రెండూ లేకపోతే అవి లేకుండానే ఆధార్ కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. అలాంటివారు బయోమెట్రిక్ ఎక్సెప్షన్ ఎన్‌రోల్‌మెంట్ గైడ్‌లైన్స్ కింద పేరు, లింగం, చిరునామా, పుట్టిన తేదీ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. ఆ వివరాలతో కూడిన బయోమెట్రిక్స్ ఇస్తే సరిపోతుందని తెలిపారు. వాళ్ల దగ్గర ఏయే అంశాలు లేవో ఆ వివరాలను ఎన్‌రోల్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడంతోపాటు.. మార్గదర్శకాలకు అనుగుణంగా ఫొటోగ్రాఫ్ తీసుకోవాలని సూచించారు. ఈ నిబంధనలను పాటించిన అనంతరం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ సూపర్‌వైజర్ ధ్రువీకరిస్తే సరిపోతుందని వెల్లడించారు. ఇక జోసిమల్ చేసిన విజ్ఞప్తితో అదే రోజే యూఐడీఏఐ అధికారులు రంగంలోకి దిగారు. కొట్టాయం జిల్లాలోని కొమరకంలో ఆమె ఇంటికి వెళ్లి ఆధార్ నెంబర్‌ను నమోదు చేయించారని రాజీవ్ చంద్రశేఖర్ ఒక ప్రకటన లో తెలిపారు. జోసిమల్‌లా ఎవరికైనా చేతివేళ్లు లేకపోయినా ఉన్నా వేలి ముద్రలు సరిగా పడక పోయినా ఇతర ఏదైనా వైకల్యం కారణంగా ముద్రలు వేయలేకపోయినా ఇతర ప్రత్యామ్నా య బయోమెట్రిక్ విధానాల ద్వారా వారి వివరాలు నమోదు చేసుకోవాలని అన్ని ఆధార్ సర్వీ స్ కేంద్రాలకు సలహా జారీ చేసినట్టు చెప్పారు.


# లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి..

ఆ వ్యక్తి తనకు సంబంధం లేని ఒక హత్య కేసులో నిందితుడిగా చిత్రీకరింపబడ్డాడు. దీంతో చేయని తప్పుకు జైలు శిక్ష కూడా అనుభవించాడు. అయినా కుంగిపోకుండా ధైర్యంగా పోరాటం కొనసాగించాడు. న్యాయవాద విద్యను పూర్తి చేసి.. ఏకంగా లాయర్‌గా మారాడు. చివరికి తన కేసును తానే వాదించుకుని నిర్దోషిగా విడుదలయ్యాడు. అందుకోసం 12 ఏళ్లుగా న్యాయ పోరాటం చేశాడు.

లా చదివి తన కేసును తనే వాదించుకున్న వ్యక్తి

మన దేశంలో న్యాయవ్యవస్థపై చాలా నమ్మకం ఉంటుంది. అక్రమ కేసుల్లో ఇరుక్కున్న వారికి న్యాయవ్యవస్థనే నిర్దోషులుగా చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయం ఆలస్యమైనా చివరికి గెలుస్తుందని నిరూపించిన సంఘటనలు కోకొల్లలు. అదే విధంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 12 ఏళ్ల క్రితం జరిగిన జంట హత్యల కేసులో ఇరుక్కున్న ఓ వ్యక్తి.. లా చదివి ఆ కేసును వాదించి విజయం సాధించాడు. చివరికి ఆ అక్రమ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. దీంతో 12 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 2011 లో ఉత్తర్‌ప్రదేశ్ మీరట్‌లో ఇద్దరు కానిస్టేబుల్‌లు దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో అమిత్ చౌదరీ అనే 18 ఏళ్ల వ్యక్తిని నిందితుల్లో ఒకరిగా పోలీసులు గుర్తించారు. పోలీస్ సిబ్బంది హత్యకు గురి కావడంతో ఆ ఘటన యూపీ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపడంతో అప్పటి సీఎం మాయావతి తీవ్రంగా స్పందించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కేసులో మొత్తం 17 మందిని నిందితులుగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. అందులో 18 ఏళ్ల అమిత్ చౌదరీ కూడా ఉన్నాడు. వారిపై ఐపీసీతోపాటు నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ కింద కఠినమైన అభియోగాలు మోపారు. అయితే ఈ ఇద్దరు కానిస్టేబుల్‌ల హత్య వెనుక కైల్ అనే క్రిమినల్ ముఠా హస్తం ఉందని పోలీసులు గుర్తించారు. ఆ ముఠాలోనే అమిత్ చౌదరి భాగమని గుర్తించిన పోలీసులు అతడిని జైలుకు తరలించారు. 2 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అమిత్ చౌదరీ.. ఈ కేసులో తాను నిర్దోషిని అని మొర పెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే లా విద్యను చదవాలని నిర్ణయించుకున్నాడు. బాగ్‌పత్‌లోని కిర్తల్ గ్రామానికి చెందిన ఒక రైతు కుమారుడైన అమిత్ చౌదరీ.. జైలు జీవితాన్ని అనుభవించినా.. తన పట్టుదలను మార్చుకోలేదు. ముజఫర్‌నగర్ జైలులో శిక్ష అనుభవిస్తున్న భయంకరమైన గ్యాంగ్‌స్టర్‌లు అనిల్ దుజానా, విక్కీ త్యాగి తనను వారి గ్యాంగ్‌లలో చేర్చుకోవడానికి ప్రయత్నించారని అమిత్ చౌదరీ పేర్కొన్నాడు. అయితే ఆ జైలులో ఉన్న జైలర్.. తనను గ్యాంగ్‌స్టర్‌లు లేని బ్యారక్‌లో ఉంచినట్లు తెలిపాడు. ఇక 2 ఏళ్ల జైలు శిక్ష తర్వాత 2013 లో బెయిల్‌పై విడుదలైన అమిత్ చౌదరి.. ఈ కేసులో తాను నిర్దోషిని అని నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే బీఏ ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎమ్ సహా పలు లా కోర్సులను చేశాడు. చివరికి బార్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద పట్టాను అందుకున్నాడు. ఈ క్రమంలోనే తన కేసును తానే వాదించుకున్నాడు. అయితే ఆ ఇద్దరు కానిస్టేబుల్‌లను చంపిన కేసు ఎలాంటి సాక్షులు, వాంగ్మూలాలు లేకుండా నత్త నడకన సాగింది. ఈ క్రమంలోనే న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో చేరడానికి అన్ని అకడమిక్ అర్హతలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆ కేసు కోర్టు విచారణ జరపగా.. అమిత్ చౌదరీ నిందితుల తరఫున వాదించారు. ఈ క్రమంలోనే అమిత్ చౌదరీ సహా 13 మంది వ్యక్తులను ఈ కేసులో నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది.

కానిస్టేబుళ్లు క్రిషన్‌పాల్, అమిత్ కుమార్‌లను హత్య చేయడానికి, వారి వద్ద ఉన్న తుపాకులను ఎత్తుకెళ్లేందుకు నిందితులు కుట్ర చేశారని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో వారిని నిర్దోషులుగా కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఈ జంట హత్యల్లో అసలైన నిందితులైన సుమిత్ కైల్, నీతూ, ధర్మేంద్రలను దోషులుగా గుర్తించారు. అయితే 2013 లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుమిత్ కైల్ హత్యకు గురయ్యాడు. కానిస్టేబుల్‌లను చంపి వారి తుపాకీలను తీసుకున్నందుకు నీతుకు జీవిత ఖైదుతోపాటు రూ. 20 వేల జరిమానా కోర్టు విధించింది. తీర్పుకు ముందే ధర్మేంద్ర క్యాన్సర్‌తో మరణించాడు. అయితే భారత సైన్యంలో చేరాలనేది తన కల అని అమిత్ చౌదరీ పేర్కొన్నాడు. అయితే దానికి సిద్ధం అవుతుండగానే.. 2011 లో తన జీవితమే మారిపోయిందని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ కేసు కారణంగా తాను లా కోర్సు చేసినట్లు తెలిపాడు. ప్రస్తుతం క్రిమినల్ జస్టిస్‌లో పీహెచ్‌డీ చేయాలనుకుంటున్నట్లు వివరించాడు.




# ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో
# యానిమేషన్ బాహుబలి

భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఎన్నేసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.




# సర్ మరో అవకాశం ఇవ్వండి
# బుచ్చిబాబు పోస్ట్.. వైరల్

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

# నన్ను నమ్మి..నడిపించిన నా దేవత
# భార్య రహస్య గోరఖ్‌పై కిరణ్ ప్రశంసలు




యువ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయన సమర్పణలో రూపొందిన 'తిమ్మరాజుపల్లి టీవీ' చిత్రం ఏప్రిల్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సుమారు 25 మందికి పైగా కొత్త నటీనటులను, దర్శకుడు వి. మునిరాజ్‌ని పరిశ్రమకు పరిచయం చేస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం చేసిన ప్రసంగం అందరినీ కదిలించింది. 'ఈ సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు.. పల్లెల నుంచి పెద్ద కలలతో వచ్చిన సుమారు 50 మంది టెక్నీషియన్ల, నటీనటుల జీవిత స్వప్నం' అని ఆయన తెలిపారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఎవరినీ సహాయం కోరలేదని చెప్పిన కిరణ్, ఈసారి మాత్రం కొత్తవారి కష్టానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో పరిశ్రమ పెద్దలు, విమర్శకులు ఈ సినిమాను ఆదరించాలని కోరారు. ఈ వేడుకలో ఆయన తన భార్య, నటి రహస్య గోరఖ్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా నిలిచాయి. తాను హీరో కాకముందు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, ఆ సమయంలో రహస్య తనకు అండగా నిలిచిందని చెప్పారు. అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో కూడా ఆమె నన్ను నమ్మింది. తినడానికి కూడా కష్టమైన సమయంలో ఇంటి నుండి భోజనం తీసుకువచ్చి నన్ను ఆదుకుంది. నేను హీరో అవుతానని విశ్వసించి నా చేయి పట్టుకుంది అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్న సినిమా అయినప్పటికీ టెక్నికల్ పరంగా ఎక్కడా రాజీ పడలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్ర బృందం కష్టానికి గుర్తింపుగా, వారి కుటుంబ సభ్యుల కోసం భారతదేశంలోనే అతిపెద్ద స్క్రీన్‌పై స్పెషల్ ప్రీమియర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం విశేషం.




# వారణాసి కోసం దేవర సెట్స్ ?


సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.



# శివ కార్తికేయన్ రూ.50 లక్షల స్టోరీ!

సుబ్రహ్మణ్య స్వామి స్టోరీ నేపథ్యంలో సాగే డివోషనల్, యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. దీఎ: కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ కున్న ప్రత్యేకతే వేరు. కోలీవుడ్ హీరోల్లో తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించే కలైమామని పురస్కారాన్ని సొంతం చేసుకుని అందరిని ఆశ్చర్యపరిచిన శివ కార్తికేయన్ చిన్న స్థాయి నుంచి కెరీర్ ప్రారంభించి ఇప్పుడు హీరోగా, నిర్మాతగా అద్భుతమైన విజయాల్ని సొంతం చేసుకుంటూ తమిళనాట మంచి పాపులారిటీని సొంతం చేసుకుంటున్నారు. ప్రస్తుతం నాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మిస్తున్న యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. శివ కుమార్ మురుగేషన్ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే శివ కార్తికేయన్ గొప్పతనం గురించి నటుడు ప్రేమ్ కుమార్ చెప్పిన స్టోరీ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. శివ కార్తికేయన్‌తో తనకున్న భావోద్వేగభరిత అను బంధాన్ని ఈ సందర్భంగా వెల్లడించడమే కాకుండా రూ.50 లక్షలకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ స్టోరీని బయటపెట్టారు. ూశ్రీంశీ =ఝు - గ్లోబల్ క్రైసిస్.. టాలీవుడ్ షూటింగ్స్ మారుతున్నాయా? దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి ట్రెండ్ అవుతోంది. ప్రేమ్ కుమార్ ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. -మా అబ్బాయికి విదేశాల్లో చదువుకోవడానికి అడ్మీషన్ వచ్చింది. నేను దీనికి సంబంధించిన ఎడ్యుకేషన్ లోన్ కోసం ఓ బ్యాంక్ వారిని సంప్రదించాను. అయితే ఎడ్యుకేషన్
లోన్ కోసం సదరు బ్యాంక్ వారు ఎవరిదైనా ష్యూరిటీ కావాలన్నారు. అయితే అప్పటికే నా ఇంటికి సంబంధించిన ఈఎంఐ ఉండటంతో నేను చాలా ఇబ్బదులు పడుతున్నాను. ఇదే విషయాన్ని మాటల సందర్భంలో సరదాగా హీరో శివ కార్తికేయన్‌కు చెప్పాను. ఆయన దాన్ని సీరియస్‌గా తీసుకుని నాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నాకు చెప్పకుండానే బ్యాంకులో రూ.50 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దాన్ని నాకు పూచీకత్తుగా ఇచ్చారు. నేను ఆ డబ్బు తిరిగి ఇచ్చేంత వరకు తను దాని గురించి నన్ను ఏనాడూ అడగలేదు.

# టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు
# నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి




భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.